నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | ఏప్రిల్12, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ మండలంలోని అప్పాజీపేట గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలు గురువారం రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన వారికి మంత్రి కోమటిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ మాజీ సర్పంచ్ గంగుల సైదులు, మాజీ ఎంపిటిసి రాపర్తి సతీష్, మార్కెట్ డైరెక్టర్ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో గంగుల కృష్ణ,గంగుల అంజయ్య, బొద్దుపల్లి శ్రీను, పోసమని నరసింహ,పెద్దగోని శ్రీను, గంగుల శ్రీనుతో పాటు పలువురు ఉన్నారు.

నేడు రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

టాప్రా ఆధ్వర్యంలో మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే రిటైర్డ్ ఉద్యోగులకు నేడు యూటీఎఫ్ భవన్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు టాప్రా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డు పై ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ కు ఎంపిక చేయబడిన వారిని నల్లగొండ నుండి హైదరాబాద్ కు ఆసుపత్రి యాజమాన్య%శీ% వారే, వారి వాహనంలో ఉచితంగా తీసుకు వెళ్లి ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి నల్లగొండకు చేరుస్తారని తెలిపారు. కావున విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై ఉచితంగా కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు.

ఫూలే స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తాం


నల్గొండ కలెక్టరేట్


నల్లగొండకలెక్టరేట్


చిట్యాల

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి విద్యా ద్వారానే సాధ్యమని భావించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే నేటి తరానికి ఆదర్శప్రాయుడని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు.జ్యోతిరావు పూల జయంతి సందర్భంగా ఆ సంఘం పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎల్బిసి బత్తాయి మార్కెట్ హమాలి యూనియన్ జెండా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం సామాజిక అణిచివేతకు గురవుతుందని వారిని చైతన్యం చేయడం కోసం ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక సంఘీభావ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలోసీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ, సలివోజు సైదాచారి, మార్కెట్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బుర్ర లింగస్వామి, హమాలీ నాయకులు రుద్రాక్షి శ్రీకాంత్, ఎస్. మల్లేష్, డి. నగేష్ ఎస్. గట్టయ్య కొత్త నాగరాజు, పొదిలి వెంకన్న, వెలుగు రాములు, కొత్త మాధవ్, తెలుసూరు లక్ష్మి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి కార్యక్రమాన్ని గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ లో ఉన్న జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్గొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్


నల్గొండ కలెక్టరేట్

రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో...

మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతి వేడుకలను బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్ లు జ్యోతిబాపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఎఎస్ అధికారి ప్రభాకర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వి. రమేష్, హౌసింగ్ పిడి అండ్ ఇంచార్జి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, రాజ్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డుల ఎడి శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో మోతిలాల్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మండలం వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం లోని ఎంపిడీఓ కార్యాలయంలో ఎంపీడిఓ వర్కాల మోహన్ రెడ్డి జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు డాకు నాయక్,విజయ్ కుమార్,రవీందర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, ముంతాజ్,జూనియర్ అసిస్టెంట్ వెంకట్,సీనియర్ అసిస్టెంట్ మురళి,కంప్యూటర్ ఆపరేటర్ ఎల్లయ్య,గోవర్ధన్,శ్రీను తదితరులు పాల్గొన్నారు..

మండల కేంద్రంలో మహా నాయకుల విగ్రహాల కూడలిలో మహాత్మ జ్యోతిరావు పూలే వేడుకలు విగ్రహాల వ్యవస్థాపక అధ్యక్షులు పులిమాల కృష్ణారావు ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘసంస్కర్త సామాజిక సేవకుడు బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడి లింగయ్య,మాజీ ఎంపీటీసీ బుడిగపాక లక్ష్మయ్య, మాజీ తిరుమలగిరి సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,విద్యాసాగర్, ముత్యాలు, వెంకటేశ్వర్లు, పరమెష్,శ్రీను,మల్లయ్య,నాగార్జున, ప్రసాద్, వెంకటేశ్వర్లు,సత్యనారాయణ, ప్రభాకర్, అంజి పాల్గొన్నారు.

దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..జ్యోతిరావుపూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తిరుమలగిరి అంజి నల్లగంతుల నాగభూషణం వస్కుల మట్టయ్య డాక్టర్ రాజు ముండ్ల గిరి కాంతయ్య రెమడాల పరశురాములు పొలగని వెంకటేశ్వర్లు కోడి రెక్క మల్లయ్య పోతుగంటి కాశీ దేవయ్య జయరాజు బొంగర్ల వెంకటయ్య మస్కుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాపోలు


మిర్యాలగూడ

పరమేశ్ అన్నారు. గురువారం మిర్యాలగూడలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్,బీసీ సంఘాల జెఏసి అధ్యక్షులు మారం శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు సర్నాల వెంకన్న యాదవ్, గంగ పుత్ర సైదులు మధుసూదన చారి,గుడిపాటి కోటయ్య యాదవ్,మొక్క పరుశురాం గౌడ్,తోట యోగిందర్,దేవరకొండ సైదులు,గంగుల బిక్షం, జటా వత్ రాంబాబు,శంకర్ నాయక్ సింగు సత్యానంద్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలోజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్ర పటానికి పులమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి గంధం రామకృష్ణ చిలుకూరు బాలుమారం శ్రీనివాస్ పాతనబోయిన వెంకటయ్య బైరం బాలరాజు పల్ల శీను అంబటి వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో.... స్థానిక రాఘవ థియేటర్ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి లు ఎండి సయ్యద్ ,జిల్లా యాదగిరి, దీరావత్ లింగ నాయక్, ఏఐటిసి నాయకులు వలపట్ల వెంకన్న, పట్టేటి వెంకన్న ,గోనగంటి జానయ్య, రహిమాన్ శ్రీనివాసరాజు, పేరుపొంగు నాగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో జ్యోతి రావుపూలే చిత్రపటానికి ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి బంటు వెంకటేశ్వర్లు పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమం లోరాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు నసీరోద్దీన్ బాబా, ఉప్పల పాటి గోపాలకృష్ణ బీసీ గంధం శ్రీనివాస్, ఏచూరి అనంత రాములు మచ్చా సైదులు, పోగుల సైదులు గౌడ్ వెంకటేశ్వర్లు గర్దాస్ ప్రభాకర్, అనుముల సైదులు, సజ్జల వెంకటరెడ్డి శోభనద్రి, రాము పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలో పూలే విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ పూలమాలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పగిడి రామలింగ యాదవ్ , కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, దామరచర్ల మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్,రాష్ట్ర అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం మహాత్మ జ్యోతిరావుపూలే 197వ జయంతి ఉత్సవాలను ప్రజా సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, దళిత సంఘం జిల్లా నాయకులు ఇరిగి వినోద్ వ్హో ప్రజా సంఘాలు దళిత సంఘం నాయకులు గాదెపాక రమేష్ , దళిత హక్కుల పోరాట సమితి కన్వీనర్ ఊరుపక్క వెంకటయ్య, పూల చిన్న వెంకటయ్య, డోల్ దెబ్బ మండల నాయకులు పన్నాల మల్లయ్య, సత్తయ్య ,రాములు, యాదయ్య, నరసింహ, వెంకటయ్య, వంశీ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల టౌన్ : మహిళల విద్య కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల కృషి మరువలేనిదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు.పూలే జయంతి సందర్భంగా గురువారం నాడు చిట్యాల మండల కేంద్రంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అదేవిధంగా మహనీయుల విగ్రహాల నిర్మాణ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు . ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పి టి సి మెంబర్ పామనుగుళ్ళ అచ్చాలు, నారబోయిన శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, గాలి లింగయ్య ,పోకల యేసు రత్నం, బోడ శ్రీను ,జిట్ట కృష్ణ , బరాల యాదగిరి, జంపాల వెంకన్న ,చిత్రగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్లరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది.వీరితోపాటు పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,ప్రసాద్,నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజికవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు . జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ ,పిఎసిఎస్ చైర్మన్లు జాల నరసింహా రెడ్డి,డాక్టర్ వేణుధర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్,నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, రాంసింగ్ నాయక్, పున్న వెంకటేష్, బిక్కు నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,సాయిరాం నాయక్,స్థానిక కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ వి టి, కార్యదర్శి శ్రీధర్ గౌడ్ ,నరేష్ ,చండీశ్వర్, మధు ,యాదయ్య ,రాము తదితరులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ,చల్లేటి భాస్కరాచారి, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమాచారి, సిరందాసు రామదాసు, నాగయ్య, ఆంజనేయులు, శ్రీను ,విఠలాచారి ,శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ టౌన్ : మహాత్మా జ్యోతిరావుపూలే జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ లోని విగ్రహానికినల్లగొండ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి,కంచర్ల కృష్ణా రెడ్డి,నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, మారగోని గణేశ్, రావుల శ్రీనివాస రెడ్డి,సంధినేని జనార్ధన్ రావు,మెరుగు గోపి,గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, ఎంపీటీసీ ఉట్కూరు సందీప్ రెడ్డి బొజ్జ వెంకన్న సత్తి, తదితరులు వెంటఉన్నారు.

నార్కట్ పల్లి : మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. ఎంజీయు పిఆర్ఓ, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మల మధు మాట్లాడారు. ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఎస్ పిఓ డా వగ్గు సైదులు, హరి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి బస్టాండ్ వద్ద మహాత్మ జ్యోతి రావుపూలే చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య బీసీ సంఘాల నాయకులు రాధారపు బిక్షపతి ఐతరాజు యాదయ్య బోయపల్లి శీను చెరుకు పెద్దలు సిపిఎం నాయకులు చింతపల్లి బయన్న గుండె రవి వడ్డేపల్లి నాగరాజు దైద నాగరాజు మంద పరశురాం, తదితరులు పాల్గొన్నారు

హాలియా : పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో గురువారపట్టణంలోని బస్టాండ్ సెంటర్లో సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. .ఈ కార్యక్రమంలోరాష్ట్ర పిఆర్టియుటిఎస్ ఉపాధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుమాది పాపిరెడ్డి, కన్మంతరెడ్డి జైపాల్ రెడ్డి, జయరాం నాయక్,పేర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

నాటి రైతాంగ పోరాటం నేటికి స్ఫూర్తిదాయకం

- **కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం లో జూలకంటి**

నవతెలంగాణ-మిర్యాలగూడ

స్వాతంత్ర్యానికి ముందు జరిగిన రైతాంగ పోరాటం నేటికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఆ పార్టీకార్యాలయంలో ఆ సంఘం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 1936లో ఏర్పడిన అఖిల భారత కిసాన్ సంఘ్ రైతాంగ సమస్యల పై రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. భూస్వాములకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిపారని గుర్తు చేశారు. ఆ పోరాటంలో 80 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు రైతన్న సమస్యలపై సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలో రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమం చేశారని తెలిపారు. నాటి ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో రైతాంగ ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఒకే దేశం ఒకే మతం ఒకే ఆహారం ఒకే సాంప్రదాయం ఉండాలని కోరుకుంటున్నారని మోడీని మళ్లీ గెలిపిస్తే రాజ్యాంగం రద్దు అవుతుందని చెప్పారు.బీజేపీని ఓడించేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధం కావాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని కోరారు. వామపక్ష అభ్యుదయ భావాలు కలిగిన నాయకులను గెలిపించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ఊర్మిళ, గోవింద్ రెడ్డి, చౌగాని వెంకన్న, కోటి రెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ


నల్లగొండకలెక్టరేట్

నల్లగొండ కలెక్టరేట్ : పార్లమెంటులో రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయడంలో విఫలమైన బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్ రెడ్డి నాగిరెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గురువారం ఆల్ ఇండియా కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డాక్టర్స్ కాలనీ సిద్ధార్థ కాలేజ్ వద్ద రైతు సంఘం జెండాను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న ఆల్ ఇండియా కిసాన్ సభ ఏర్పడిందని అన్నారు. జాతీయ ఉద్యమంలో భాగంగా ఆవిర్భవించిన ఏఐకేఎస్ ఒకవైపు బ్రిటిష్ సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే మరోవైపు జమీందారులు జాగీర్దార్లు కు వ్యతిరేకంగా సంస్థానాలలో పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. అర్హులైన పేదల కు భూమి దక్కాలని, కౌలు రేట్లు తగ్గించాలని, గ్రామీణ ప్రాంతాలలో సాగు చేస్తున్న రైతులకు రుణాలు మాఫీ చేయాలని అనేక ప్రాంతీయ డిమాండ్లను తీసుకొని నిరంతరం పోరాటాలు నిర్వహించిందన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, రైతు సంఘం నల్గొండ పట్టణ నాయకులు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, గడ్డం రాములు, సల్లోజు విష్ణుమూర్తి, పాక మల్లయ్య కళ్లెం బుచ్చిరెడ్డి, కళ్ళు రామకృష్ణారెడ్డి, దండెంపల్లి యాదయ్య, మారయ్య సాకే వెంకటేశ్వర్లు, కత్తుల ముత్తయ్య, లోకసాని జాన్ రెడ్డి, శ్రీనివాస చారి, చెరుపల్లి శివమ్మ ,శ్యామల ప్రసన్న,నెరే జానయ్య, సువర్ణ, రమేష్ ఎన్నమల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి :మండల కేంద్రంలో ఏఐకేయస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ మహిళా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల జెండాను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ ఏప్రిల్ 11 1936న దేశంలో ఏఐకేయస్ ఆవిర్భావించింది అని


కేతెపల్లి

చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో 11 ఏప్రిల్ 1936న ఏఐకేఎస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ ఉద్యమంలో భాగంగా ఆవిర్భవించిన ఏఐకేఎస్ ఒకవైపు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే మరోవైపు జమీందారులుకు వ్యతిరేకంగా సంస్థానాల్లో పోరాటాలు నిర్వహించింది అర్హులైన పేదలందరికీ భూమి పంచాలని కౌలు రేట్లు తగ్గించాలని, గ్రామీణ ప్రాంతంలో సాగు చేస్తున్న రైతులకు రుణమాఫీలు చేయాలని అనేక స్థానిక డిమాండ్లతో నిరంతరం పోరాటం చేసిందని చెప్పారు. రైతు సంఘం కేతేపల్లి మండల అధ్యక్షులు కోట లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య కర్ర బాలయ్య అబ్రహం కుకుట్ల శోభన్ సత్తిరెడ్డి గుండ గాని శీను మరియమ్మ నాగయ్య మరియు ఇతర ప్రజా సంఘాల నాయకులు గీత సంఘం జిల్లా అధ్యక్షులు సీతారాములు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్ రాజు లింగయ్య పాల్గొన్నారు.

వేములపల్లి : రైతులకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని రైతు సంఘం మండల కార్యదర్శి పాల్వాయి రామ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆల్ ఇండియా కిసాన్ సంగ్ పిలుపుమేరకు జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతుల సమస్యలపై పోరాటాలు చేయటంలో ఏఐకేఎస్ ముందు భాగంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, మండల


వేములపల్లి

కన్వీనర్ కోడి రెక్క వెంకన్న, ఐద్వా జిల్లా నాయకురాలు పాదూరి గోవర్ధన ,డివైఎఫ్ఐ నాయకులు సైదులు, నారాయణ ,బిక్షం, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

24న రఘువీర్ రెడ్డి నామినేషన్

- **పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లాలి**
- **మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఈనెల 24న నామినేషన్ వేస్తారని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.గురువారం నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ సెంటర్లో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి మంత్రి మాట్లాడుతూ నామినేషన్ రోజున ఉదయం 9 గంటలకు నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. 12 గంటలకు నామినేషన్ వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కూడా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ముఖ్య నాయకులంతా తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈనెల 20 నుంచి పార్టీ శ్రేణులంతా ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 సీట్లు గెలిపించుకోవాలని తెలిపారు.కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, పేదలందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. ఉపాధి హామీ లాంటి పథకం పెట్టి, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని అన్నారు. రఘువీర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి పార్లమెంటు కో-ఆర్డినేటర్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, పద్మావతి, లక్ష్మారెడ్డి, జైవీర్ రెడ్డిలు, ముఖ్య నాయకులంతా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

- **మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ**

నవతెలంగాణ -హాలియా

ఆస్తి పన్నుపై ప్రభుత్వ ఇస్తున్న ఐదు శాతం రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపాలిటీలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించి ఐదు శాతం రాయితీ పొందాలని పేర్కొన్నారు. గతంలో బకాయి ఉన్న వారికి ఇది వర్తించదని, బకాయిలతో పాటు ఈ ఏడాది పన్ను కూడా చెల్లించిన వారు రాయితీ పొందవచ్చని తెలిపారు.

13న ఆర్టీఐ సమావేశం

నవతెలంగాణ -పెద్దవూర

ఈ నెల 13 న సమాచార హక్కు వికాస సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఉదయం 10-30 నుండి రెండు గంటల వరకు జరుగు సమాచార హక్కు చట్టం 2005 అవగాహన సదస్సు ను విజయవంతం చేయాలని సమాచార హక్కు చట్టం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యారమాద కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లాలోని జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, మండలాల కమిటీల సభ్యులు,ఆయాక మిటీల బాధ్యులు,ప్రతి సభ్యుడు సమయానికి హాజరుకావాలని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక

జహంగీర్‌ను గెలిపించండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

నవతెలంగాణ-కేతపల్లి

ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ. జహంగీర్‌ను అధిక మెజార్టీ తో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం పార్టీ కార్యాలయంలోపార్టీ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే లోక్సభ ఎన్నికల్లో భువనగిరి పది సంవత్సరాలుగా ఈ దేశాన్ని ఏలిన బీజేపీ ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకి కట్టబెట్టి ఈ దేశ రైల్వేలు బ్యాంకింగ్ విమానయానం లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి దేశంలో నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెంచి పోషించింది అని చెప్పారు.దేశంలోని యువత ఉపాధి లేక పొరుగు దేశాలకు వలస వెళ్తా అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఈ పది సంవత్సరాల కాలంలో అమలు చేయకపోగా ప్రజల్ని మోసం చేయడానికి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం మళ్ళీ



ఎన్నికల్లో మతం పేరుతోటి దేవుని పేరు చెప్పి ప్రజల ముందుకు వస్తావున్నది అని అన్నారు. డబ్బు సంచులతో నోట్ల కట్టలతో వచ్చేటటువంటి అభ్యర్థులను ఓడించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి ఎండి జాంగిర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, జి .సీతారాములు ,మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, కోట లింగయ్య లకపాక రాజు, గుండగాని శ్రీను, శోభన్ పాల్గొన్నారు.

దండ శ్రీనివాస్‌రెడ్డి వర్ధంతి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

సీనియర్ కాంగ్రెస్ నాయకులు దండ శ్రీనివాస్ రెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గురువారం ఉచిత అల్పాహార వితరణ చేశారు. దండ శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్యూఐ నాయకుడిగా దండ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించారని రాజకీయ ప్రస్థానం ఎంతోమందికి ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డైమండ్ శ్రీనివాస్, వి ఎం నాయుడు, గాయం ఉపేందర్ రెడ్డి, పాదం శ్రీనివాస్, కోలా సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలంలోని అనంతారం , అంబేద్కర్ నగర్ లలో ని ఐకేపీ ధాన్యం కనుగోలు కేంద్రాలను ను మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు గురువారం సందర్శించి తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులందరు వరి పంట కోసిన తరువాత తమ యొక్క పొలాల్లోనే 17శాతం తేమ ఉండేటట్లు ఆరబెట్టుకున్న తరువాతనే సెంటర్లకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సైదయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకట్ రెడ్డి, శ్రీను, సీసీ లక్ష్మణ్ ,సెంటర్ల ఇన్చార్జ్ లు భాస్కర్, విజయ, జయమ్మ మరియు రైతులు దేశగాని శ్రీనివాస్, గోడిశాల స్వామి, లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మద్దిరాల



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ చామాకూరి శ్రీనివాస్ సోదరుడు ఛామాకూరి మల్లేష్ ఇటీవలే అనారోగ్యం తో మృతి చెందగా గురువారం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొలగాని మల్లయ్య ఇటీవలే అనారోగ్యం మృతి చెందగా వారి కుమారులు బొలగాని బిక్షపతి,యాకస్వామి, ఉమేష్ లను పరామర్శించి మాట్లాడుతూ ఇరు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పొలుమల్ల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేసు లింగయ్య రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడడంతో ఆయనను పరామర్శించారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను గౌరవిద్దాం

- సామాజిక చైతన్యాన్ని కలిగించిన గొప్ప వ్యక్తి
- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సూర్యాపేటకలెక్టరేట్...

మహా త్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సాధి ద్దామని జిల్లా కలెక్టర్ ఎస్‌వెంక ట్రావు పిలుపు నిచ్చారు. స్త్రీలు విద్యావం తులు కావాలని పాఠశాలలను పెట్టి విద్య నేర్పిన మహనీయుడని అన్నారు. గురువారం మహత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల వ్యవస్థలో లోపాలను గుర్తించి ఆనాడే సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు. మహిళలు చదువుతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి జ్యోతిబాపూలే మహిళల చదువు కోసం స్వయంగా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలకు చదువు నేర్పించాడని తెలిపారు. అణగారిన వర్గాల వారికి సమాన హక్కులు, అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం పూలే కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పిడి మధుసూదన్ రాజు, జడ్పీ సీఈవో వివి అప్పారావు, డిఎస్‌ఓ మోహన్ బాబు, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీష్ రెడ్డి, జడ్పీ సీఈవో కిషన్ ,తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ జనరల్ సెక్రెటరీ దున్న శ్యామ్, కలెక్టరేట్ ఏవో మధుసూదన్ రెడ్డి ఆర్డీఓ వేణుమాధవ్, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ,డిఎల్పిఓ ఎస్తేర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను గౌరవిద్దాం : కలెక్టర్

సూర్యాపేట :మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు పిలుపునిచ్చారు. స్త్రీలు విద్యావంతులు కావాలని పాఠశాలలను పెట్టి విద్య నేర్పిన మహనీయుడని అన్నారు. మహత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక ఎంజీ రోడ్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల వ్యవస్థలో లోపాలను గుర్తించి ఆనాడే సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజ, జడ్పీ సీఈవో వివి అప్పారావు, డిఎస్‌ఓ మోహన్ బాబు, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీష్ రెడ్డి, జడ్పీ సీఈవో కిషన్ ,తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ జనరల్ సెక్రెటరీ దున్న శ్యామ్, కలెక్టరేట్ ఏవో మధుసూదన్ రెడ్డి ఆర్డీఓ వేణుమాధవ్, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ,డిఎల్పిఓ ఎస్తేర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక టీఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే నిమ్నజాతి కులాల అభివృద్ధికి మహిళా విద్యాభివృద్ధికి కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు అరుణభారతి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సిహెచ్ వీరారెడ్డి, బి ఆడం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పల్లె అనిల్ కుమార్, చిలుక రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ డి శ్రీనివాస్ చారి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి ఆనంద్ ,వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఆర్ సత్యనారాయణ, ఏ సీనయ్య, బి రమేష్, ఎస్ సైదా, డి నరేందర్, ఎం యాదయ్య బి శ్రీను ,చంద్రు, జే నాగయ్య డి కృష్ణ, పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి రావుపూలే ఆశయా సాధనకు కృషి చేయాలి

బలహీన వర్గాల మహిళలకు చదువు ఉండాలని తన బార్య సావిత్రిభాయికి చదువు చెప్పించి తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా సమాజానికి అందించిన మహనీయుడు సామాజిక విప్లవ కారుడు జ్యోతి రావ్ పూలే అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.జ్యోతి రావుపూలే జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయం లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం మద్య మహిళలకు చదువు దూరం చేసి శ్రామిక మహిళ గా వంటింటికి పరిమితం చేసినా సందర్భంగా తన భార్యకు సావిత్రి భాయి కి తానే స్వయంగా చదువు నేర్పి అనేక నిర్బంధాల, దాడులు మద్య, గల్లి గల్లికి తిరిగి మహిళలకు చైతన్య వంతులను చేసిన గొప్ప మహనీయుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు,శ్రామిక మహిళ సంఘము జిల్లా కన్వీనర్ చెరుకు యాక లక్ష్మీకె.వి.పి.యస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట రెడ్డి,ఎల్.ఐ.సి యూనియన్ నాయకుడూ సంజీవ,పి.ఎన్. యం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, జి.యం.పి.యస్ జిల్లా కార్యదర్శి వి.రవి యాదవ్ ఎల్లయ్య, నవ తెలంగాణ జిల్లా ఇన్చార్జి వెంకట రెడ్డి, మదు సేగువీరా, కుక్కల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ మార్పు కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహానుభావుల స్ఫూర్తిని బావి తరాలకు అందించాలని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారణ పిల్లె లు అన్నారు.మహత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మట్టిపల్లి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక యం.జి రోడ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హసిన్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, కౌన్సిలర్లు కక్కిరేణి శ్రీనివాస్, కొండపల్లి దిలీప్ రెడ్డి,అన్నేపర్తి రాజేష్, కుంభం రాజేందర్, ఆల్ ఇండియా చిరంజీవి ఫ్యాన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్,నాయకులు చలమల్ల నరసింహ,కంచుకోముల వెంకట్,భూపతి నారాయణ, గైగుల్ల మహేష్ యాదవ్, ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘసంస్కర్త మాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

తుంగతుర్తి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని యూటీఎఫ్ మండల అధ్యక్షులు మల్లెపాక రవీందర్ కొనియాడారు.గురువారం మండల కేంద్రంలోని మహత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భీమనపల్లి శ్రీనివాస్,మల్లెపాక వెంకన్న,



సూర్యాపేట.....

కొండగడుపుల క్రాంతి కుమార్, ఇరుగు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్ : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని ఆయన చూపిన మార్గం బలహీన వర్గాలకు స్ఫూర్తిదాయకమని పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సాగర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం గౌరవ సలహాదారులు ఆర్,బి, అంజనేయులు సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీష్ సాగర్, రాష్ట్ర కార్యదర్శి చీర్ల విష్ణుసాగర్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు సురేష్ సాగర్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేంద్రసాగర్, రాష్ట్ర నాయకులు తిరుమలేశ్ సాగర్, గణేష్ సాగర్ రామచంద్ర సాగర్, మధు (సురేష్) సాగర్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల పరిధి లో గల తొండ గ్రామ అభ్యుదయ కమిటి ఆద్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జంపాల భిక్షం మహాత్మ పూలే కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కనుకు కృష్ణ,భాస్కర్, సైదులు, నాగరాజు, మధు, ప్రశాంత్, రవి , మల్లయ్య లింగేశ్, శ్రీకాంత్ గౌడ్ , చక్రపాణి, లక్ష్మయ్య కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రం చౌరస్తాలో సామాజిక తెలంగాణ రాష్ట్ర మహాసభలు, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, జీఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు నల్ల చక్రపాణి, కందుకూరి ప్రవీణ్, చేను శ్రీనివాస్, పోరెల్ల లక్ష్మయ్య, మల్కాపురి మహేందర్, పులిగిల్ల వీరమల్లు,ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలిలో నిర్వహించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు, రాపోలు నవీన్ మర్రి నాగేశ్వరరావు బాల వెంకటేశ్వర్లు చిలక రాజు శ్రీను తాళ్లపల్లి రవి, రాచకొండ అజయ్, కర్రీ సతీష్ రెడ్డి, బాదే నాగరాజు, కుంకు శ్రీనివాసరావు,ఎస్కే ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండడెస్క్ : పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మం



నేరేడుచర్ల....

డలంలోని అర్వపల్లి చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలేచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వీర పాపయ్య సామాజిక వేదిక నాయకులు దడిపెల్లి వెంకట్ బందెల అర్వపల్లి మచ్చ నరసయ్యసిపిఎం పార్టీ నాయకులు బొజ్జశ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు అని రెడ్డి రాజేందర్ రెడ్డి మోరపాక సత్యం దర్శనపు కృష్ణమూర్తి మాజీ ఎంపీటీసీ నర్సింగ శ్రీనివాస్ గౌడ్ మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

చిలుకూరు : జ్యోతిరావు పూలే గొప్ప వ్యక్తి అని మండల ఎంపీడీవో గిరిబాబు తాసిల్దార్ ధ్రువకుమారు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బాపు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసినటువంటి విషయాలను ప్రజలకు వివరంగా వివరించారు ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ కరుణ శ్రీ స్పెషల్ ఆఫీసర్ రూపేందర్ సింగ్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మునగాల: మండలంలోని తాహశీల్దారు మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో గురువారం జ్యోతి రావు పూలే జయంతి వేడుకల ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాహ శీల్దారు వలిగొండ ఆంజనేయులు,ఎంపి డిఓ రమేష్ దీన్ దయాల్, ఆర్ఐ రాధా రెడ్డి, పాల్గొన్నారు.

కోదాడరూరల్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆదర్శవంతుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ అన్నారు. గురువారం పట్టణంలో హమాలి అడ్డవద్ద సిఐటియు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు, సిఐటియు పట్టణ నాయకులు దాసరి శ్రీనివాస్, హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పో యిలపొంగు కాటయ్య, రాముడు, ధనమూర్తి, పూర్ణయ్య, సైదులు, వెంకన్న, కోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సూర్యాపేట డిఈ అమరబోయిన శ్రీనివాస్ హుజూర్‌నగర్ వెంకట కృష్ణయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఏవో కోటేశ్వరరావు యూనియన్ నాయకులు పోతరాజు రమేష్ బాబు జగదీష్ వీరబాబు కృష్ణయ్య అంజయ్య రమేష్ వెంకటాద్రి శ్రీను సత్యనారాయణ సైదులు బొడ్డు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ. జహంగీర్‌ను గెలిపించండి

- 19న జరిగే నామినేషన్‌కు వేలాదిగా తరలిరావాలి
- భువనగిరి పార్లమెంటు అభివృద్ధి సిపిఐఎం తోనే సాధ్యం
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట



సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ.జహంగీర్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్నారని అలాగే పార్టీ నుండి ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నాడని పేర్కొన్నారు. ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు పోరాట చరిత్ర లేదన్నారు. కేవలం డబ్బు సంచులతో వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని విమర్శించారు. గతంలోబీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎలాంటి కృషి చేయని బూర నర్సయ్య గౌడ్ పార్టీ మారి బిజెపి తరఫున పోటీ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,బి ఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కు భువనగిరి పార్లమెంటు సరిహద్దులు తెలవన్నారు. గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటులో వామపక్షాల బలం తగ్గడంతో బిజెపి కార్పొరేట్ శక్తులు గత పది సంవత్సరాల కాలం నుండి ప్రజా వ్యతిరేక బిల్లులను తీసుకువచ్చి పార్లమెంట్ లో ఆమోదింప చేసుకుంటున్నారని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజల పైన ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని కాపాడుకునేందుకు ఎర్రజెండాలు ప్రాతినిధ్యం పార్లమెంటులో ఉండాలన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నుండి ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేసి పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. అంతటి చరిత్ర కలిగిన ఎర్ర జెండాను ఆదరించి ప్రశించే గొంతును పార్లమెంటుకి పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి తోడ్పడాలని అందుకు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో ని నకిరేకల్, తుంగతుర్తి, జనగాం, ఇబ్రహీంపట్నం, మునుగోడు, ఆలేరు, భువనగిరి స్థానాల్లో గతంలో కమ్యూనిస్టులు గెలిచారని గుర్తు చేశారు. నేటికీ బలమైన కేంద్రాలుగా ఈ నియోజకవర్గాలు ఉన్నాయని ఈ ఎన్నికల్లో బూర్జువ పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన సిపిఐఎం గెలుపును ఆపలేరని అన్నారు. ఏప్రిల్ 19న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కు సిపిఐఎం తరపున నామినేషన్ వేయనున్నామని తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- ఐదుగురికి గాయాలు

నవతెలంగాణ -సూర్యాపేట రూరల్





రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, ఐదుగురికి గాయాలైన సంఘటన గురువారం సూర్యాపేట మండల పరిధిలోని రాయని గూడెం గ్రామ శివారులోని రాజు గారి తోట హెూటల్ దాటిన తర్వాత ఎన్‌హెచ్ 65 రోడ్డుపై జరిగింది. సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం..రాయినిగూడెం గ్రామ శివారులో రాజుగారి తోట హోటల్ దాటిన తర్వాత జాతీయ రహదారి 65పై సూర్యాపేట వైపు నుండి కేతేపల్లికి వెళ్తున్న రోడ్డుపక్కన చెట్టుకు ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న జటంగి సాయి (17),అంతటి నవీన్ (20), వారికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు.వీరితో పాటు కారులో ప్రయాణిస్తున్న అబ్బూరి గణేష్,కావటి శివలకు గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావం ఏర్పడడంతో మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్సులో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరితోపాటు ప్రయాణిస్తున్న మరో ముగ్గురు మరగోని మహేష్, ఉదయ్, కారు డ్రైవర్ చింతపల్లి ధనుష్ ప్రమాద స్థలం నుంచి పారిపోయరని కారులో ప్రయాణిస్తున్న అబ్బూరి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సూర్యాపేట రూరల్ ఎస్సై ఎస్ బాలు నాయక్ తెలిపారు.

బొమ్మ గాని వెంకటయ్య ఆశయాలను సాధిద్దాం



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధులు గీత పని వరల రాష్ట్ర నాయకులు కీర్తిశేషులు కామ్రేడ్ బొమ్మగాని వెంకటయ్య ఆశయాలను సాధించాలని సీపీఐ రాష్ట్ర నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, కెవియల్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రథమ వర్ధంతి సందర్భంగా ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మగాని వెంకటయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో దున్నేవాడికి భూమికి గీసే వారికి చెట్టు అని నినాదంతో భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన పోరాటంలో ముందుండి పోరాడిన మహా నాయకుడు అని కొనియాడారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనంతుల మల్లేశ్వరి, ఏఐటియుసి ప్రాంతయ అధ్యక్షులు దంతల రాంబాబు, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మ గాని శ్రీనివాస్, దొరిపెల్లి శంకర్, సీనియర్ నాయకులు ఖమ్మం పాటి అంతయ్య, చివేముల మండల కార్యదర్శి ఖమ్మం పాటి రాము, గీత పనివారల జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని కందగట్ల ,రామోజీ తండా , తుమ్మలపెన్ పహాడ్, కోటపహాడ్ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మండల వ్యవసాయ అధికారి దివ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శైలజ రైతులు పాల్గొన్నారు.

పృథ్వి జయంతి సందర్బంగా అన్నదానం

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిక్కి రమేష్ అనిత ల కుమారుడు పృథ్వి ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతి చెందాడు.కాగా గురువారం పృథ్వి 18వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని వృద్ధ ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో తొట్ల సుధాకర్, హరీష్, మహేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలికి పరామర్శ

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు తండ్రి రాపోలు నరసయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు బుధవారం అనారోగ్యంతో మరణించారు.ఈ మేరకు విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ వారి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,గుడిపాటి నరసయ్య,జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, వివిధ మండలాల అధ్యక్షులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉద్యమాల వేగుచుక్క ఏఐకేఎస్

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశ వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం వేగుచుక్కల పోరాటం చేసేది ఏఐ కె ఎస్ మాత్రమేనని తెలంగాణరైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో అఖిలభారత కిసాన్ సభ (ఏఐకెఎస్) ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 1936 ఏప్రిల్ 11 న వలస పాలన కు , భూస్వామ్య పీడనకు, కంపెనీ వ్యవసాయ కు వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెల్లుబికిన రైతుల పోరాటం సంఘటిత పర్చే క్రమం లో ఉత్తర ప్రదేశ్ లక్నో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొప్పుల రజిత, దండ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా సంఘాల బాధ్యులు కో లిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, వేల్పుల వెంకన్న జె నరసింహారావు, ఎం, రాంబాబు,నెమ్మాది మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : దేశంలో రైతు సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేసే సంఘం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘమని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ప్రపంచ ఖ్యాతిని పొందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, బెంగాల్ తెబాగ రైతాంగ పోరాటం, కేరళ ఉన్నప్ప వాయిలార్ రైతాంగ పోరాటం, మహారాష్ట్ర వర్లి ఆదివాసీ గిరిజన రైతాంగ పోరాటాల్లో అఖిల భారత కిసాన్ సభ భాగస్వామి అన్నారు. ప్రస్తుత దేశంలో కార్పొరేట్ వ్యవసాయంకు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ ముఖ్య భాగస్వామి అని కార్పొరేట్ వ్యతిరేక పోరాట దినోత్సవం గా



సూర్యాపేట

కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా రైతులు నిర్వహించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సైదులు, ప్రభాకర్, కేశవ ముత్తేశం, లింగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండడెస్క్ : దేశానికి వెన్నుముక రైతు అయినందున దేశంలో రైతు రాజ్యం రావాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణకేంద్రంలో అఖిల భారత కిసాన్‌సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు, మత్స్యజీఎంపిఎస్ సంఘాల జిల్లా ,మండల నాయకుల శీలం శ్రీను, వట్టెపు సైదులు,రేపాకుల మురళి,పాసనబోయిన హుస్సేన్, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,పాశం వీరబాబు, తుమ్మకొమ్మ యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, పాశం వెంకటనారాయణ, చిన్నం వీరమల్లు, రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, గణపవరపు శ్రీను, కాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండడెస్క్ : రైతుసంఘం ఆవిర్భావదినోత్సవం సందర్భంగా గరిడేపల్లి



హుజూర్‌నగర్‌లో..

మండలం పరిధిలోని వెలిదండ గ్రామంలో రైతుసంఘం మండల కార్యదర్శి యానాల సోమయ్య జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతు సంఘం మండల నాయకులు అమ్మడి బిక్షం యానాల బిక్షం ఎలమంచి వీరయ్య కామల్ల రాంబాబు మాజీ ఎంపీటీసీ సభ్యులు యానాల సుశీల సత్యనా రాయణ శౌరి , కున్నం, గోపి, సందీప్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని జగన్నాధపురం గ్రామంలో అఖిల భారత్ కిసాన్ ఏఐకెఎస్ 89వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్కే కాజాబి తెలంగాణ రైతు సంఘం జండాను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే సైదా, రైతు సంఘం గ్రామ అ ధ్యక్ష కార్యదర్శులు భూతం మోహన్ బాబు, నేలారపు కొమరయ్య గ్రామ కమిటీ సభ్యులు కొల్లు నాగేశ్వర రావు, ఎస్కే నబీ సాహెబ్, బొల్లం రాములు, బొల్లం శ్రీదేవి, కొల్లు మాధవరావు, కొల్లు వీరవసంతరావు, కాగితాల నాగమణి, బొల్లం ఈరమ్మ, బొల్లం పద్మ, షేక్ మదర్ బి, ఎస్ కే సుల్తానా బేగం, పాల్గొన్నారు.

సాయి యాదాద్రి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో సాయి యాదాద్రి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండలం గుడి మల్కాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె నర్సింహారెడ్డి తండ్రి పెద్దిరెడ్డి జ్ఞాపకార్థం గురువారం 50 మంది వృద్ధులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మన్నె రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఎవరికి సహకరించాలో నిర్ణయించలేదు: గోద శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ రాష్ట్ర పార్టీలు నిర్ణయించలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గత రెండు మాసాల నుండి ఇండియా కూటమిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఐదు పార్లమెంటు స్థానాలు సీపీఐ గుర్తించినదని ఇందులో ఒక పార్లమెంటు స్థానం సీటు సీపీఐకి కేటాయించాలని తమ పార్టీ జాతీయ రాష్ట్ర కమిటీలు కాంగ్రెస్ అధినాయకత్వానికి ప్రతిపాదన పంపినారని తెలిపారు. పరిశీలిస్తున్నామని చెబుతూనే ఇప్పటికీ కాంగ్రెస్ నుండి ఎలాంటి సమాచారం అందలేదన్నారు. మత రాజకీయాలు విచ్చలవిడిగా కొనసాగిస్తున్న బీజేపీని ఓడించాలని ఇండియా కూటమి నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.

ప్రజల కోసం పోరాడే జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-వలిగొండ

నిరంతరం ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను ఎంపీగా గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో సీపీఐ(ఎం) మండల నాయకులు తుర్కపల్లి సురేందర్, ఏలే కృష్ణ, కందడి సత్తిరెడ్డిల అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో అనేక ప్రజా సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలను నిర్వహించడం జరిగిందని ఆ పోరాటాలకు పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎండి జహంగీర్ సారథ్యం వహించి నడిపించారని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న మూసి జల కాలుష్యం పై జిల్లా వ్యాప్త పాదయాత్ర నిర్వహించారన్నారు. గోదావరి జలాలను అందించాలని డిమాండ్తో అనేక పోరాటాలు నడిపారని అన్నారు. ప్రజలందరూ ఎన్నికల్లో ఒకసారి ఆలోచించాలని ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జాంగిర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ నారి ఐలయ్య పైళ్ల ఆశయ్య లు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఏర్పడ్డప్పటినుంచి సీపీఐ(ఎం) ఎంపీగా



భువనగిరిలో..

పోటీ చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజల కోసం నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించామని కార్మికుల, రైతుల, కూలీల పక్షాన వారి హక్కులకై పోరాడే జహంగీర్ ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార మండల కార్యదర్శి సిర్పంగి స్వామి భవిష్యత్ ఎన్నికల కర్తవ్యాలను వివరించగా సభ్యులు కర్తవ్యాలను చర్చించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం0 జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు వాకిటి వెంకటరెడ్డి కొండే కిష్టయ్య బుగ్గ చంద్రమౌళి కవిడే సురేష్ దుబ్బ లింగం కర్ణ కంటి యాదయ్య కల్మూరి ముత్యాలు,పట్టణ కార్యదర్శి గార్దసు నర్సింహతో పాటు వివిధ శాఖ కార్యదర్శిలు, ముఖ్య నాయకులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

భువనగిరి: సీపీఐ(ఎం) అభ్యర్థి యండి.జహంగీర్‌ను ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో దేశాన్ని అధోగతి పాలు చేసిందని దేశంలోని ప్రతి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్ శక్తులకు కారు చౌకగా అమ్ముతు దేశ ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పగిళ్ల ఆశయ్య, కొండమడుగు నర్సింహ్మా మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామశాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, సభ్యులు బొల్లెపల్లి స్వామి, బొల్లెపల్లి కిషన్, గంగనబోయిన బాల్ నర్సింహ్మా, గంగదార్ వెంకటేష్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

ఐకేపీ, సహకార సంఘాల ద్వారా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మార్కెట్లకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మార్కెట్ ల వద్ద ఉన్న ధాన్య రాసులను సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం మండలంలోని కూరెళ్ళ, రాఘవపురం గ్రామాలలో భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్ పార్టీ ఊరెళ్ళ గ్రామ శాఖ కార్యదర్శి టి. యాదయ్య మండల నాయకులు భాష బోయిన బుగ్గయ్య, భాష బోయిన రాములు, బండ బీరయ్య, రేసు యాదిరెడ్డి, సత్తయ్య, యాదయ్య, చంద్రమ్మ, రేణుక, కవిత, స్వామి, అంజయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- నీటి ట్యాంకులను పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్

నవతెలంగాణ-తుర్కపల్లి



వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వెంకటాపురం, వేల్పుపల్లి, గుజ్జవానికుంట తండా, మోతిరామ్ తండాలో పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి సమస్యపై గ్రామస్తులతో చర్చించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. మిషన్ భగీరథ వాటర్ సప్లై తగ్గినచో, గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీకి సంబంధించిన బోర్ వాటర్ నుండి అందరికీ సరఫరా చేయడం జరుగుతుంది. గ్రామాల్లో నీటి సరఫరా సక్రమముగా చేయుచున్నారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. మోతీరాం తండాలో నీటి సమస్య లేకుండా చేయుట కొరకు ధర్మానాయక్ రైతు వద్ద బోరును అద్దెకు తీసుకోవడం జరిగింది. క్లోరోస్కోప్ ద్వారా క్లోరినేషన్ చేసిన నీటిని పరిశీలించడం జరుగుతుందని అని తెలిపారు. ప్రతి మాసం 1వ, 11వ, 21వ తేదీల్లో ట్యాంకులను శుభ్రం చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మెహర్ సాయి, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

అనుమానితులపై అప్రమత్తంగా ఉండండి: ఎస్సై రమేష్

నవతెలంగాణ-బీబీనగర్



గ్రామాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీబీనగర్ ఎస్సై రమేష్ ప్రజలకు తెలియజేశారు. గురువారం నాడు మండలంలోని గొల్లగూడెం, ముగ్గంపల్లి, గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు ఆయన అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం కావున రాత్రి సమయంలో ఆరుబయట కానీ ఇంటి మిద్దె పైన కానీ నిద్రించే మహిళలు తాము ధరించే బంగారు ఆభరణాలను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. బంగారు ఆభరణాలు ధరించి ఆరుబయట గాని, మిద్దే పైన కానీ నిద్రించవద్దని తెలిపారు. గత నాలుగు రోజుల క్రితం భువనగిరి మండలం జరిగిన దొంగతనం విషయం వారికి తెలియపరిచారు. నిద్రిస్తున్న మహిళల నుంచి పుస్తెలతాడు లాక్కెళ్ళిన సంఘటన వారికి వివరించారు, కావున రాత్రి సమయాల్లో గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపించినట్లయితే, అలాగే ద్విచక్రవాహంపై నెంబర్ ప్లేట్ లేకుండా, నెంబర్ లేకుండా తిరిగే వారి పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని అలాంటి వారు కనిపించినట్లైతే వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నివాసముంటున్న వలిగొండ మండలం సంగెం గ్రామానికి చెందిన నిరుపేద బొడ్డు నర్సింహా ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందాడు. [illegible] పట్టణకేంద్రంలో నర్సింహా కుటుంబానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పున్న కైలాష్‌నేత రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. నర్సింహా కుటుంబానికి అండగా ఉంటానని ఆయన తెలిపారు.

భక్తజన సంద్రంగా యాదగిరి గుట్ట

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి ఆలయం గురువారం భక్త జన సంద్రం గా మారింది. ఉగాది నుండి వరుస సెలవులు రావడంతో రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు బారి గా తరలివస్తున్నారు. దర్మదర్శనంకు 4 నుండి 5 గంటల సమయం పట్టింది. భక్తుల కు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈఓ చర్యలు తీసుకుంటున్నారు. యాదగిరి గుట శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి గురువారం ఓక్క రోజు ఆదాయం 49 లక్షల 21 వేయ్యి 609 వచ్చి నట్టు ఈ ఓ తెలిపారు. ప్రధాన బుకింగ్ 2,65,100,సుప్రభాతం 10,600,బ్రేక్ దర్శనం 3,86,400,వ్రతాలు 2,64,800,వాహన పూజలు 15,000 , విఐపి దర్శనం 5,55,000 ప్రచారశాఖ 33,65 పాతగుట్ట 32,070 కొండపైకి వాహన ప్రవేశం 6,00,000 యాదఋషి నిలయం 1,21,300 సువర్ణ పుష్పార్చన 1,05,716 శివాలయం 11,400పుష్కరిణీ 450 ప్రసాదవిక్రయం 14,17,450 శాశ్వత పూజలు 55,000కళ్యాణ కట్ట 1,25,000 ఆలయ పునరుద్ధణ నిధి 5400 లాకర్స్ 140 అన్నదానం 17,133 వచ్చినట్లు వివరించారు.



సాగునీరు, భూ సమస్యలను పరిష్కారిస్తా

- సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

తనని గెలిపిస్తే మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యతో పాటూ రాచకొండ అటవీ భూముల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వంతో కొట్లాడుతానని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టసభలలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకను పార్లమెంటుకు పంపించాలని కోరారు. గత 35 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నన్ను పార్లమెంటుకు పంపించాలని కోరారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు ప్రజల పక్షాన పోరాడే గుర్తు అని మరువద్దన్నారు. వివిధ పార్టీల నుంచి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి ఎలాంటి పోరాట చరిత్ర లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,మండల కార్యదర్శి



దోడయాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాస చారి,సీనియర్ నాయకులు సురకంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పిట్టరాములు,చింతకాయల నరసింహ, రాచకొండ కృష్ణ,జనిగల నరసింహ, చాడ నరసింహ,గుంటోజు సుదర్శన చారి, గంగాదేవి బిక్షపతి. సురివి కిరణ్ గుండు లింగస్వామి, బొడ్డుపల్లి లాలయ్య, కద్తాలా భిక్షం, చింతకాయల లింగయ్య, కొమ్ము మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ ఉద్యమంలో ఏఐకేఎస్ ముఖ్య భూమిక



రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

భారత రైతాంగ ఉద్యమంలో అఖిల భారత కిసాన్ సభ(ఎఐకెఎస్) ముఖ్య భూమిక పోషిస్తుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో అఖిల భారత కిసాన్ సభ (ఎఐకేఎస్) 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతు సంఘం పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ కాలంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా రైతులపై జరిగే నిర్బంధాలను, అరాచకాలను ప్రతిఘటిస్తూ కౌలు తగ్గించాలని భూస్వాములకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం సాగించిందన్నారు. ఎన్నికల ముందు రైతులకు అనేక హామిలు ఇస్తూ రైతాంగాన్ని మోసం చేస్తున్న పాలకులపై నిత్య పోరాటాలు చేస్తూందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయభాస్కర్, నాయకులు మామిడి వెంకట్ రెడ్డి, గాదే నరేందర్, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, పిట్టల శ్రీను, ఎర్ర కాటమయ్య, రవిందర్, శానగొండ వెంకటేశ్వర్లు, పొట్లచెర్వు నాగయ్య, గునగంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి

నవతెలంగాణ-భువనగిరి

మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి ఉత్సవాలను గురువారం స్థానిక జగదేవ్ పూర్ చౌరస్తాలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బీసీల ఐక్యత కొరకు త్వరలో పూలే భవన్ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు మాటూరి అశోక్ ,మెరుగు మధు, కొత్త బాలరాజ్, పిట్టల బాలరాజ్ నరసింహ చారి, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, డి ఎల్ ఎస్ గౌడ్, బెండ శ్రీకాంత్, శ్యామల భాస్కర్, అశోక చారి, గుర్రాల శ్రీనివాస్ సారథ్యంలో పార్లమెంట్ కు పోటీ చేస్తున్న సిపిఎం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్, కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి , బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, క్యామ మల్లేష్, పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాయ దశరథ, పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగల పల్లి రవి కుమార్, బర్రె జహంగీర్ బిఎస్పి నాయకులు బట్టు రామచంద్రయ్య, తాడూరి బిక్షపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, రత్నపురం బలరాం, సిపిఐ నాయకులు ఏషాల అశోక్, ఇమ్రాన్, శోభన్ బాబు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,కొత్త బాలరాజు, పడిగెల ప్రదీప్ కుమార్, ఈరపాక నరసింహ, పిట్టల బాలరాజ్, నరాల జంగయ్య, బెండ శ్రీకాంత్, బిసుకుంట్ల సత్యనారాయణ, తాడూరి నరసింహ , సోమ రవీందర్ రెడ్డి, బర్రె నరేష్ ,బొంతల నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



సంస్థాన్‌నారాయణపురం

మహాత్మా జ్యోతి భాపూలే అని ఆయన ఆశయాలు కొనసాగించడం అంటే సనాతన ధర్మంపై పోరాడడం ద్వారానే నిజమైన నివాళి అని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తెలియజేశారు. గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో సిఐటియు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి భాపూలె జయంతిని



భువనగిరిలో..

నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ ఆశయ్య వృకాస జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, పట్టణ కన్వీనర్ గందమల్ల మాతయ్య,నాయకులు సంజీవ పాల్గొన్నారు.

రాజాపేట: మండల కేంద్రంలో మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలే మహనీయుని చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సంద్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ నేతలు ఇంజ మహేష్, ఎర్ర గోకుల నాగార్జున,రంగొల్ల శ్రీను, పెద్దోల్ల సమ్మయ్య, మంగ కృష్ణ, బీర్రు శ్రీను, బొంబాయి శ్రీను, చంద్రం, స్వామి, కోయ బాలరాజు, బొడ్డు ఉపేందర్, కిరణ్, శ్రీహరి, బిక్షపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్, సర్పంచ్ ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సుర్వి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మల్లారెడ్డిగూడెం ఎంపీటీసీ సభ్యులు నర్రి పావని నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు సురపల్లి శివాజీ, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లపల్లి లక్ష్మణ్, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ,మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు చెరుకు సత్తమ్మ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల వెంకటేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాశం రాములు, తెలంగాణ భిక్షం, రాసాల యాదయ్య,బీసీ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొత్త భాను, ఉపాధ్యక్షులు కొల్లూరి నవీన్, నాయకులు సిద్ధ గోని శ్రీనివాస్ గౌడ్, సిలివేరు సైదులు,మొగుదాల ప్రదీప్, వినుకొండ శీను, వెంకటేష్, పానుగోతూ తరుణ్, వీరమల్ల రామకృష్ణ, చరణ్, గూడ పవన్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామాజీపేటలో గురువారం మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమాన్ని మొగిలి పాక భాస్కర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుండ సిద్ధులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, డిసిసిబి డైరెక్టర్ రామచందర్, జై భీమ్ సంఘం అధ్యక్షులు మొగిలిపాక నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ లు మొగిలిపాక శంకర్, మహేందర్, కొక్కొండ యాదగిరి, చంద్రమౌళి, కొండాపూర్ అంజయ్య, ఉప్పలయ్య, బిక్షపతి, స్వామి, నరేష్, మహేష్, ఆర్గనైజర్ మొగిలిపాక విగ్నేష్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం): మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత పార్టీ జిల్లా నాయకులు యాస



ఆత్మకూర్(ఎం)..

ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి మండల నాయకులు గడ్డం దశరథ గౌడ్, సోలిపురం అరుణ, నాతి రాజు, ఎలిమినేట్ ఎలేందర్, ఎండి హైమద్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్, బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు రజక ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు సోమయ్య నాయకులునాయిని సత్యనారాయణ,వరుకుప్పల కృష్ణ, వేముల సంజీవ, పల్లెర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పగిళ్లలింగారెడ్డి నల్ల లక్ష్మణ్ నోముల గణేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు మంచాల మధు లక్ష్మయ్య సిహెచ్ నరసింహ మోష మధు లింగయ్య రాజు హరికృష్ణ చింతల ప్రకాష్ రవి పెద్దల నరసింహ శివరాజు



గుట్ట రూరల్..

సారయ్య బాలయ్య తదితరులు బండిరాల సుశీలలాలయ పాల్గొన్నారు

వలిగొండ: మండల కేంద్రంలోని బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్ర,మాల మహానాడు జిల్లా నాయకులు రాపుల్ పవన్ కుమార్, కందుల అంజయ్య, పోలపాక బిక్షపతి, పోలేపాక సతీష్, శంకర్, లింగస్వామి, విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు బత్తిని బిక్షపతి, కవిడే రామ్, నాగరాజ్, సాంబ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: అమరవీరుల స్థూపం దగ్గర గురువారం జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం బిజెపి రాష్ట్ర కౌన్సిల్అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్. కాదురి అచ్చయ్య ,కర్రె ప్రవీణ్.పర్వతాలు మండల అధ్యక్షుడు అక్కనపల్లి వెంకటరత్న చారి తాపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కొమురయ్య .ప్రసాద్ రజక.బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొజ్జ. సాంబేష్ తదితరులు పాల్గొన్నారు



ఆలేరు టౌన్..

రామన్నపేట: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని సామాజిక కార్యకర్తలు వేముల సైదులు, నోముల యాదగిరి ఆధ్వర్యంలో మండలంలోని కక్కిరేణి, నీర్నెముల గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్, పిట్ట మధుసూదన్ రెడ్డి, పిండి సైదులు, బాసాని సత్యనారాయణ, వేముల దయాకర్, శ్రీశాంత్, కోట పరమేష్, నరసింహ, లింగయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండల కేంద్రంలో గురువారం బాపుజ్యోతిరావుపులే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కుల సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నేమైన వెంకటేశం మహిళా సమైక్య నాయకురాలు వడ్లకొండ భారతమ్మ మురళి తదితరులు ఉన్నారు.

ఆలేరు టౌన్: పట్టణంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భరతమాత ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తిప్రదాతగా కొనియాడారు. ఈ సందర్భంగా పూలేకి నమస్సుమాంజలి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలాగే ఆలేరు పట్టణంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, పోరెడ్డి శ్రీనివాస్, మొరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి జల్లి నరసింహులు, మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, జిల్ల సీనియర్ నాయకులు కందుల రమన్న, ఆలేరు బిరఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు సరాబ్ సంతోష్, దయ్యాల సంపత్, ఆలేరు రైతువిభాగం పట్టణ అధ్యక్షులు జుకంటి ఉప్పలయ్య సెల్ పట్టణ అధ్యక్షులు బెదరకోట దుర్గేష్ సీనియర్ నాయకులు జుకంటి ఉప్పలయ్య, (దేవుడు) కొలనుపక రాజయ్య, యూవజన విభాగం నాయకులు చింటు, కంసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



నవతెలంగాణ-మఠంపల్లి
మండలంలోని యాతవాకిళ్లలో ఉపాధి హామీ పనులను గురువారం ఎంపీడీవో మామిడి జానకిరాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలు తీసుకోవలసిన జాగ్రత్తలుకు పలు సూచనలు చేశారు. వీరివెంట మాజీ సర్పంచ్ కొలహాలం లక్ష్మీ నరసింహ రాజు, గ్రామ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి



నవతెలంగాణ-మఠంపల్లి
శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి టీ.మల్లికార్జునరావు కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా దేవస్థాన పాలకవర్గం వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త, చైర్మెన్ చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్, కార్య నిర్వహణాధికారి సిరికొండ నవీన్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపం.. విషపు నీరు

- పరిశ్రమల వ్యర్థాలతో కలుషితమైన మూసీ
- కమ్యూనిస్టుల పోరాటం ద్వారానే పిల్లాయిపల్లి కాలువ
- మూసీ ప్రక్షాళనకు రూ.58 వేల కోట్లు కేటాయించాలి





నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి
హైదరాబాద్ రంగారెడ్డి పరిసర ప్రాంతంలోని ఫార్మా ఇండస్ట్రీలో మూసీ నదికి ఇరువైపులా వెల్సిన పరిశ్రమలు వ్యర్థ రసాయన పదార్థాలు పైపుల లైన్ ద్వారా మూసీనదిలోకి వదలడం వల్ల మూసీ పూర్తిగా కలుషితమైంది. భూగర్భ జలంలో నీరు కలుషితమై రంగుమారిన నీళు వస్తున్నాయి. మూసీ ప్రాంతాన్ని విషపు నీరు కమ్మేసినా గత్యంతరం లేక ఏండ్ల ప్రజలు ఈ నీటిని వాడుతున్నారు. మూసీ పరిహారక ప్రాంతంలో పిలాయిపల్లి కాలువ బునాదిగాని కాలువ ,ధర్మారెడ్డి పల్లి కాలువ 160 చెరువులు.. కాలువల ద్వారా పోచంపల్లి, బీబీనగర్ ,చౌటుప్పల్ ,రామన్నపేట ,చిట్యాల ,ఆత్మకూర్, మోత్కూర్ ,సుమారు పది మండలాల్లో లక్షల ఎకరాల భూముల్లో పంటలు పండిస్తున్నారు. బువ్వ పెట్టే భూమే విషయమౌతుంటే, మరో వైపు ప్రజారోగ్యం, పశు, మత్స్య సంపద, జీవజాలం మనుగడ ప్రశ్నార్థంగా మారింది.

40 ఏళ్ల క్రితం తాగునీటి అవసరాలు తీర్చిన మూసీ ఇప్పుడెందుకు మురికి కూపంగా మారిందో పాలకులు సమాధానం చెప్పాలి. కాలుష్యంపై 104 దేశాలలోని 258 నదులపై సైంటిస్టులు చేసిన పరిశోధనల్లో ప్రమాదకర నదులలో మూసీ 22వ స్థానంలో ఉంది. మూసీ నీళ్లలో కెమికల్స్ విపరీతంగా పేరుకుపోయాయని సైన్‌టిస్టులు తేల్చారు. మూసీ నీటిలో 48 రకాల క్రయశీలక ఔషధ పదార్థాల ఆనవాళ్లున్నాయి. యాంటీ బయోటెక్స్ బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్‌కు వాడే మందులు యాంటీ డిప్రెసెంట్లు ఎక్కువ మోతాదులో ఉన్నాయని వెల్లడించి మూసీ ప్రాంత భూగర్భ జలాలు మెడిసిన్ తో సమానం. నీరు తాగడం వల్ల రోగం లేకపోయినా మందులు వేసుకున్నట్లేనని ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు మందులు పనిచేయవని, కొత్త రోగాలు రావడం మూసి ఫార్మాసిటీకల్‌తో కలిసి ఫార్మా డంపింగ్ యార్డ్‌గా మారింది. ఈ పరివాహక ప్రాంతంలో 70 కిలోమీటర్ల దాకా నీరు కలుషితమైంది. భూగర్భంలో నలభై మీటర్ల లోతు వరకు కాలుష్యం చేరిపోయింది .నీటిలో 0.3 మిల్లీ గ్రాములు ఉండవలసిన బయో కెమికల్ యాక్సిడెంట్లు 170 ఎంజిల నుండి 185 ఎంజీల వరకు చేరాయి. మూసీ పరివాహక ప్రాంతం వెంట 12 వేలకు పైగా పరిశ్రమలు ఉన్నాయని ఆ పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం, వ్యర్థపదార్థాలతో మూసీ కాలువ మురికి కూపంగా, డంపింగ్ యార్డ్ గా మార్చారని దీనిని నివారించవలసిన పాలకులు ఓట్ల రాజకీయం తప్ప ప్రజల ఆరోగ్యం పట్టడం లేదు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూసీ ప్రక్షాళనలకు, కాలుష్య నివారణకు తగు చర్యలు చేపట్టాలని, ప్రత్యమ్నయ నీటిని అందించాలని కోరుతున్నారు.

కమ్యూనిస్టులతోనే పిలాయిపల్లికాలువ

పిలాయిపల్లి కాలువ కమ్యూనిస్టుల పోరాటాల ద్వారా వచ్చింది. వందల మంది రైతులతో పాదయాత్రలు అనేక ఉద్యమాలు, నాలుగు రోజుల పాదయాత్ర 90 కిలోమీటర్లు రూ.23 కోట్ల 52 లక్షల కాలువ పనులు ప్రారంభమయ్యాయి. ద్వారా2006 సంవత్సరంలో ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాదయాత్ర 90 కిలోమీటర్లు వందలాది మందితో పాదయాత్ర నిర్వహించి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ప్రాంత రైతాంగ బాధలను తెలియపరిచింది. ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం పిలాయిపల్లి కాలువ మర్మతుల కోసం 23 కోట్ల 52 లక్షల రూపాయలను వెచ్చించి కాల్వ పనులను ప్రారంభించింది. పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట, చిట్యాల, మండలాల వరకు కాలువ పనులు చేపట్టారు. పోచంపల్లి మండలం రామన్నపేట చౌటుప్పల్ మండలాల వరకు కొంత సాగునీరు అందించినా ఇప్పటికి పూర్తిస్థాయిలో అందకపోవడంతో ఈ ప్రాంత భూములు బీడలుగానే మిగిలిపోయాయి. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ముఖ్యమంత్రి కేసీఆర్ ధర్మారెడ్డి ,బునాది పిలాయిపల్లి కాలువ మరమ్మతుల కోసం సుమారు రూ.280 కోట్లు కేటాయించారు. కేటాయించి సంవత్సరాలు గడిచినప్పటికీ కాల్వ పనులు పూర్తికాలేదు. క్రాప్ హాలిడే ద్వారా రైతులు కోట్లాది రూపాయలు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నట్లు మూసీ ప్రక్షాళన వెయ్యి కోట్లు కాదు 58 వేల కోట్లను కేటాయించి. మూసీ నది సుందరీకరణ చేయడం కాదు నీరును శుద్ధీకరణ చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి.

చట్టసభల్లో కమ్యూనిస్టులు లేకపోవడం వల్లే ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైంది:

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ. జహంగీర్

చట్టసభలో కమ్యూనిస్టులు లేకపోవడం వల్ల పిల్లాయిపల్లి కాలువ ప్రాజెక్టులు తోపాటు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండీ.జహంగీర్ మే 13న జరిగే ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ప్రాజెక్టుల నిర్మాణ, మూసీ ప్ర క్షాళన పూర్తయ్యేవ రకుప్రభుత్వం పై ప్రజల పక్షాన పోరాడుతాం. ఈ ప్రాంతం నుంచి గతంలో గెలుపొందిన ఎంపీలు బూర నర్సయ్య గౌడ్ ,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు ఈ ప్రాజెక్టుల గురించి అవగాహన లేక చట్టసభలో మాట్లాడలేదు. చట్టసభలో ప్రజల పక్షాన పోరాడే వామపక్ష నాయకులు లేకపోతే ప్రజా సమస్యలు పరిష్కారం కావని ప్రజలు గమనించి పోరాడే వారిని గెలిపించాలి. గతంలో ఈ ప్రాంతం నుంచి గెలుపొందిన ఎంపీలకు వ్యాపారాలు వ్యాపకాలుతప్ప ప్రజా సమస్యలు పట్టలేదు ప్రజలు కల్పించిన పదవులను అడ్డం పెట్టుకొనిరాజభోగాలు అనుభవించారు పేదోడిని గెలిపిస్తేపేదసమస్యలపె ప్రభుత్వాలను ప్రశ్నిస్తా.. ధనవంతులను గెలిపిస్తే తాము మరింత ధనవంతులు ఎలా అవ్వాలని ఆలోచనతో పని చేస్తారు. భూమి భుక్తి కోసం జరిగిన పోరాటాలు కమ్యూనిస్టులు కీలక పాత్ర ప్రజలు ఆలోచించి ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థిగా నాకు ఓటేసి గెలిపించాలి

సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



నవతెలంగాణ-సూర్యాపేట
సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మల్లు వెంకట్ నరసింహ రెడ్డి భవన్ లో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఆమె అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశం వెనుకబడడానికి ప్రధాన కారణం విద్య అని గుర్తించి ఆ విద్య ద్వారా సామాజిక మార్పు సాధ్యమవుతుందని నమ్మిన మహాత్మ జ్యోతిరావు పూలే స్త్రీల విద్య కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్,పులుసు సత్యం,కొప్పుల రజిత, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, ప్రజాసంఘాల నాయకులు కోడి ఎల్లయ్య, వెలుగు మధు చేగువేరా,సాంబయ్య, నెమ్మాది మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రద్దు చేసే బీజేపీ కుట్రలపై పోరాడుదాం



నవతెలంగాణ -నల్లగొండ టౌన్
రాజ్యాంగాన్ని రద్దు చేసే మతోన్మాద బిజెపి కుట్రలను తిప్పికొడదామని కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలాడు నాగార్జున చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ అన్నారు. గురువారం కేవిపిఎస్ వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ దొడ్డి కొమరయ్య భవనంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పులే, అంబేడ్కర్ జయంతి స్ఫూర్తి తో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, ఉధృతం చేస్తామని సామాజిక, న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి బిజెపి కుట్రలు చేస్తుందని అన్నారు. 3000 ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టజూస్తుందన్నారు. స్వతంత్ర పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని జాతీయ జెండాను వ్యతిరేకించి భారత రాజ్యాంగం పనికిరాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్‌బీజేపీలు నేటి దేశభక్తి ఫోజు పెడుతున్నాయని విమర్శించారు. మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద మనువాద దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

24 గంటలు పోలీస్ నిఘా

- ఎస్పీ రాహుల్ హెగ్డే



నవతెలంగాణ-సూర్యాపేట
పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతరాష్ట్ర సరిహద్దు వెంట నిఘా ఉంచామని, సరిహద్దు వెంట, రామాపురం , రోడ్డు వద్ద, మట్టపల్లి బ్రిడ్జి వద్ద, దొండపాడు వద్ద, పులిచింతల ప్రాజెక్ట్ వద్ద, చింత్రియాల వద్ద, బగ్గమాదారం వద్ద అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నమని వివరించారు. ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. అలాగే అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లు ఎన్.హెచ్ 65 పై టేకుమట్ల వద్ద, బీమారం వద్ద. పాతతిరుమలగిరి వద్ద, వెలిషాల వద్ద, మామిల్లగుడెం వద్ద, శాంతినగర్ వద్ద చిల్లేపల్లి వద్ద, కుంటపల్లి వద్ద ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పారామిలిటరీ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన స్థాయికి అధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1 కోటి 71 లక్ష నగదు, 7 లక్షల 75 వేల విలువ గల మద్యం, 20 వెల విలువగల గంజాయి, 1 కోటి 14 లక్షల విలువగల ఆభరణాలు, 86 లక్షల విలువగల ఇతర విలువైన ఎలక్ట్రానిక్,వస్తువులు, ఇతర వస్తువులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో 75 లక్షల విలువగల మద్యం సీజ్ చేశామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 4 కోట్ల 55 లక్షల విలువైనవి సీజ్ చేసినట్టు తెలిపారు.

సర్క్యులర్ 1894ను అమలు చేయాలి



నవతెలంగాన - చిట్యాల టౌన్
ఉపాధి హామీ చట్టంలో సర్క్యులర్ 1894 తక్షణమే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలం పేరపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 2023 డిసెంబర్ 14న తెలంగాణ గవర్నమెంట్ పంచాయతి రాజ్, రూరల్ డెవలప్మెంట్ డిపార్మెంట్ వారు జారీ చేసిన సర్కులర్ నెంబర్ 1894 ఎన్ఆర్జిఇయే పనులు 2023 ప్రకారం ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తూ 32 జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని ,ఒక మనిషికి రోజు రెండు లీటర్ల వాటర్ సప్లై కి రెండున్నర రూపాయలు చొప్పున ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులు అమలు చేసే విధంగా ఆదేశాలు జారీ చెప్పినప్పటికీ నేటికీ అమలు కావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 వ తేదీ నుండి దినసరి కూలి 300 రూపాయలు ఇస్తామని ప్రకటించిందని కానీ ఎండలు తీవ్రతరంగా ఉండడం మూలంగా కూలీలకు పనికి తగ్గ వేతనం రావడం లేదన్నారు. సమ్మర్ అలవెన్స్ 30శాతం అమలు చేయాలని, కొలతలు లేకుండా వేతనం ఇవ్వాలని, పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, మండల కార్యదర్శి మెట్టు పరమేష్, మండల ఉపాధ్యక్షులు ఆరూరి నరసింహ, నాయకులు అంతటి యాదయ్య, అంతటి నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు వెంగలి రేణుక, ఉపాధ్యక్షులు బోడిగే శోభ, కార్యదర్శి అంతటి పార్వతమ్మ, సహాయ కార్యదర్శి అంజమ్మ, కోశాధికారి బొడిగే పారిజాత, రజిత, ప్రభావతి, ఉమా, వరలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టు అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాన-చిట్యాల టౌన్
నిజాయితీగా ప్రజా సమస్యల పై పోరాటమే దినచర్యగా కొనసాగుతున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ. జహంగీర్ ను అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి, గెలిపించాలనిఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు .మండలంలోని వెలిమినేడు గ్రామంలో గురువారం నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసే జహంగీర్ ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు.పార్టీ సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రశ్నిం చే గొంతు గల వామపక్ష, కమ్యూనిస్టు అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించి, ఎర్రజెండా ఘనతను చాటిచెప్పాలని విజ్ఞప్తి చేశారు. నెల కంటే నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్,మండల పార్టీ కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి, మాజీ యం పి టి సి మెంబర్ దేశబోయిన స్వరూప, గ్రామ శాఖ కార్యదర్శి పంది నరేష్, అరూరి శంభయ్య, మామిడి రాములు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్
మండలంలోని చింతలపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లమల బిక్షమయ్య బుధవారం అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొన్న స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి గురువారం వారి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి నాయకులు రామకృష్ణ, వినయ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, మండల పార్టీ అధ్యక్షు కృష్ణా నాయక్, మండల నాయకులు చిన్న రామయ్య పాల్గొన్నారు.

కరుణాకర్‌కు జ్యోతిరావుపూలే అవార్డు



నవతెలంగాణ-తిరుమలగిరి
మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే రాష్ట్రస్థాయి అవార్డును పసుపులేటి కరుణాకర్ కు గురువారం హైదరాబాదులోని ఈశ్వర్ భవన్ లో జరిగిన జయంతి ఉత్సవాలలో అందజేశారు. ఈ అవార్డును బీసీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతు బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తున్న నాయకులకు ఈ అవార్డును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మహాత్మ జ్యోతిరావు పూలే నిర్మాణ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, వివిధ బీసీ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ- నేరేడుచర్ల
ఏప్రిల్ నెల మాసం మహనీయులైన మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు జయంతులను కలిపి ఏప్రిల్ 14 న ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలో నిర్వహించే మహనీయుల జయంతి సభను జయప్రదం చేయాలని, మహనీయుల జయంతి దినోత్సవ కమిటీ అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు బెల్లంకొండ గోవిందు, ప్రధాన కార్యదర్శి జిలకర రామస్వామి ఎడవల్లి చంద్రయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానికంగా వారు మాట్లాడుతూ ఈ సభలో అధికారులు ప్రజాప్రతినిధులు ,ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల, సామాజిక, రాజకీయ పార్టీలకు చెందిన వివిధ సంఘాల, రంగాల వారికి, యువతి, యువకులు, విద్యార్థులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఆట- మాట- పాట కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధూళిపాల ధనుంజయ నాయుడు, తాళ్లపల్లి రవి, గాజుల పున్నమ్మ, చిలక రాజు శ్రీను, రాపోలు నవీన్, కర్రీ సతీష్ రెడ్డి, రావుల సత్యం, ముత్యాల భాస్కర్ , బాదే నాగరాజు, ఎడవెల్లి వెంకటకృష్ణ, కొదమగుండ్ల వెంకటయ్య, చింతల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్‌ను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-భువనగిరి
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఈద్గాల వద్ద ప్రార్థనల అనంతరం పలువురు నాయకులు వచ్చి వారికి శు భాకాంక్షలు తెలుపుతూ అలాయి బలాయి తీసుకున్నారు.

రంజాన్ వేడుకల్లో సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్

రంజాన్ వేడుకలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి యండి. జహంగీర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రదేశాలకు వెళ్లి ముస్లిం సోదరులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కల్లూరి మల్లేశం, మాటూరి బాలరాజు పాల్గొన్నారు.



భువనగిరిలో

మహమ్మదీయులకు పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ లీడర్ నజీర్ గారి ఇంట్లో ఏర్పాటుచేసిన మలాఖాత్‌కు విచ్చేసి మహమ్మదీయ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు ఈద్గాలు సందర్శించి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి డెలికేట్ తంగళ్ళపల్లి రవికుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, సల్లావుద్దీన్, అబాజ్, మజ్హార్, అబెడ్ అలి హైదర్, అతర్, అతీక్ అహ్మద్ పాల్గొన్నారు.

మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా దగ్గర సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పగిళ్ల ఆశయ్య, కొండమడుగు నర్సింహ్మా మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, సభ్యులు బొల్లెపల్లి స్వామి, బొల్లెపల్లి కిషన్, గంగనబోయిన బాల్ నర్సింహ్మా, గంగదార్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం): మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి అజీముద్దీన్, ఎండి హైమద్, ఎండి షానూర్, అఫ్జల్, కరీం, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని స్థానిక ఈద్గా వద్ద గురువారం ముస్లింలు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ షరీఫ్, మహమ్మద్ ఆరిఫుల్లా, సయ్యద్ సాదిక్, సయ్యద్ అజ్జు, జహంగీర్, సయ్యద్ ఎజాస్, సయ్యద్ అబ్బాస్, నదిమ్, అబ్దుల్ రహీం, అజీజ్, హైమద్, అన్వర్, వహీద్, ఫర్హాద్, జమీల్, జహంగీర్, జానీ, ఇక్బాల్, గాలిబ్ సాబ్, సలీం, కమల్, బాబా, అఫ్జల్, హసన్, అద్నాన్ పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండలంలో ముస్లింలు ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నా కైలాష్ గ్రామంలో టిపిసిసి జాయింట్ సెక్రటరీ మహ్మద్ రజాక్ నివాసంలో, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాధగోని జంగయ్య గౌడ్ ఎండి రహీమ్ షరీఫ్ ఇంట్లో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ ఖాలేక్, ఫెరోజ్,నాతి లక్ష్మణ్ గౌడ్, శ్రీను,ఉస్మాన్, నరసింహ కాటన్ వెంకన్న గౌడ్,అనిల్, చుక్క సైదులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల గ్రామంలో ముస్లిం సోదరులు గురువారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రామన్నపేట: భారతదేశ ప్రజల్లో పరమత సహనం మెండుగా ఉంటుందని పరమత సహనమే భారతదేశానికి ఆభరణం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. రంజాన్ పండగ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అక్రమ్ ఇంట్లో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల ఎం.పి.పి పూస బాలమణి బాల నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పున్న



గుట్టరూరల్..

జగన్మోహన్ పూస బాలకిషన్, ఎంపీటీసీలు ఎండీ రేహాన్, మాదూరి జ్యోతి రామచంద్రరావు, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, బత్తుల కృష్ణ గౌడ్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేష్, కునూరు కృష్ణగౌడ్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు. అలాగే.. రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు సిపిఐ(ఎం) పార్టీ నాయకులు ముస్లిం సోదరులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మాట్లాడారు. శు భాకాంక్షలు తెలిపిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రామన్నపేట వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, పిట్టల శ్రీను, కందుల హనుమంతు, బోయిని ఆనంద్ తదితరులు ఉన్నారు.



చౌటుప్పల్..

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని ముస్లిమ్‌లు గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లిమ్‌లు నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలు, మజీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు అలయ్ బలయ్ తీసుకుంటూ రంజాన్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు సైతం అలయ్‌బలయ్ తీసుకున్నారు.

యాదగిరిగుట్టరూరల్: ముస్లిములకు పవిత్ర రంజాన్ సందర్భంగా ఎంపీటీసీ కర్రే విజయ వీరయ్య యాదగిరిగుట్ట మండలం మల్లాపురం ఈద్గ వద్ద గురువారం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ మనుషుల్లో మానవీయ విలువలను పరస్పర ప్రేమను రాగలరని పెంపొందిస్తుంది అన్నారు.

బీబీనగర్: గురువారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, గోళి పింగళ్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, పంజల వెంకటేష్ గౌడ్, పంజాల సురేష్ గౌడ్, ముస్లిం సోదరులకు ఈద్గా వద్ద రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్, ఎండి ఫరీద్, ఎండి దస్తగిరి, ఎండి అస్గర్ ఆలీ, ఎండి మోయిన్,తో పాటు కాసుల రఘునందన్ గౌడ్, నరసింహారెడ్డి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. రంజాన్ సందర్భంగా గుట్ట మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.ఈ సందర్భంగా అలాయి బలాయి తీసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ పండుగ ముఖ్యంగా దాన గుణాన్ని నేర్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏరుకల సుద హెమెందర్ గౌడ్,గుండ్లపల్లి భరత్,ముఖ్యర్ల మల్లేష్ బిట్టు హరిష్, ముస్లిం తమ పెద్దలు పాల్గొన్నారు.

పీఏపల్లిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

లోక్ సభ ఎన్నికలవేళ ఉమ్మడి పీఏ పల్లి మండలంలో. బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. గురువారం. మండల అధ్యక్షుడు వంగాల ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పీఏసీఎస్ చైర్మన్ తేర మణిపాల్ రెడ్డితో సహా ఐదుగురు ఎంపీటీసీలు, 16 మంది. మాజీ సర్పంచులు, ఆరుగురు పీఏసీఎస్ డైరెక్టర్లు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు,యువ నేతలు ఆ పార్టీకి, పార్టీ సభ్యత్వానికి ముకుమ్మడి రాజీనామాలు సమర్పించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ. ప్రజా ప్రతినిధుల,కార్యకర్తల అభీష్టం మేరకు మండల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాజీనామాలు. సమర్పించినట్లు తెలిపారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించండి

మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆపార్టీ బొమ్మలరామారం మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం పిలుపునిచ్చారు. మండలంలోని తిముకుంట గ్రామం సీపీఐ(ఎం) శాఖ సమావేశం ఏలూరు నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంటు నియోజవర్గం అభివృద్ధిలో ఆ మెడ దూరంలో ఉన్నదని,ఎంతో చరిత్ర కలిగిన ఎర్ర జెండాను ఆదరించి ప్రశ్నించే గొంతుకను పార్లమెంటుకి పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి తోడ్పడాలని అందుకు భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పోశయ్య, వెంకటేష్ ,భాష, మల్లేష్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు



నల్గొండ కలెక్టరేట్

- పాల్గొన్న మంత్రి, మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దర్గా, మసీదులలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో గల ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, సిపిఎం నాయకులు ఎండి. హాశం, సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ముస్లిం సోదరీ, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేష్ గౌడ్, జడ్పీటీసీ సభ్యులు వంగూరి లక్ష్మయ్య, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, కౌన్సిలర్ లు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అదేవిధంగా నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా మతసామరస్యంతో ఐక్యమత్యంగా కలిసుండాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెం పల్లి సత్తయ్య అన్నారు.

గురువారం పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ఈద్గా ప్రార్థనలు ముగించుకొని వస్తున్న ముస్లిం సోదరులకు ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ: రంజాన్ పండుగ వేడుకలు గురువారం మిర్యాలగూడ డివిజన్లో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. 30 రోజులపాటు ముస్లింలు కటోర ఉపవాస దీక్షలు నిర్వహించి గురువారం రంజాన్ పండుగ జరుపుకున్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఉండి సర్వమత శాంతి కోసం ప్రార్థనలు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ఖాదీమ్ ఈద్గా (బంగారిగడ్డ), రైల్వే స్టేషన్ అనంతపురం ఈద్గాల వద్ద గురువారం ఉదయం ఈద్ నమాజులు చేశారు. ప్రపంచ శాంతి కొరకు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాల వద్ద వారికి అలింగనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బంగారుగడ్డ ఈద్గా వద్ద జనమైత్రి ఆధ్వర్యంలో మంచినీరు అందించారు. బి ఎల్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి: ప్రతి ఒక్క మానవుడు తన జీవితంలో తోటి వారితో ప్రేమ , అనురాగాలతో కలిసిమెలిసి ఉంటూ పరలోకం జీవితం కోసం పరితపించాలని ముఫ్తి మహమ్మద్ జుబేరుద్దీన్ హుసమి. పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాలో ప్రసంగించారు. అనంతరం ప్రత్యేక నమాజు చేశారు.

రంజాన్ వేడుకల (ఈద్-ఉల్-ఫితర్) ను మండలంలోని నార్కెట్పల్లి ఏపీ లింగోటం అక్కినపల్లి అమ్మనబోలు గ్రామాల్లో ఈద్గా లలో ప్రత్యేక నమాజ్ చేసి ఈదుల్ ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ఇమామ్ లు హాఫిజ్ మొహమ్మద్ మతిన్, మౌలానా ఆజం, హాఫిజ్ ఫరీద్, మాజీ మస్జిద్ అధ్యక్షులు,షబ్బీర్ హుస్సేన్ మన్సూర్ ఖాన్, మహమ్మద్ సాదత్ అలి, యాసిన్ ఖాన్, కో ఆప్షన్ వాజిద్ అలీ, యూసుఫ్,ఎండి అజీజ్, సర్వర్ అలి తదితరులు పాల్గొన్నారు, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊశయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య జేరిపోతుల భరత్, దుబ్బాక శ్రీధర్. తదితరులు పాల్గొని. ముస్లిం సోదరులకు ఈద్గాలో శుభాకాంక్షలు తెలిపారు.

చిట్యాలటౌన్ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులకు పలు పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ప్రార్థనలు చేసిన మైనారిటీ సోదరులకు సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో ముస్లిం సోదరులకు అంతటి పారిజాతం నరసింహ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలోఆ పార్టీజిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,



దేవరకొండ

పామనుగుళ్ళ అచ్చాలు, మండల పార్టీ నాయకులు శీలా రాజయ్య, నారబోయిన శ్రీనివాసులు, బొడ్డు బాబురావు, జిట్ట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని పాత శివనేని గూడెం రోడ్ లో గల ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా మైనార్టీ సోదరులకు(ఈద్ ముబారక్) మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య,రేముడాల లింగుస్వామి,కోనేటి కృష్ణ, గంట శ్రీనివాస్ రెడ్డి, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి ,మైనార్టీ నాయకులు ఎండి ఇబ్రహీం,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దేవరకొండ : మతసామరస్యానికి లౌకిక వాదానికి ప్రతీక రంజాన్ పండగ అని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా పట్టణ శివారులోని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థన లో పాల్గొని మాట్లాడారు.అనంతరం ముస్లిం మత పెద్దల, సోదరుల తో అలింగనం చేసుకోని శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్లు జాల నరసింహారెడ్డి ,డాక్టర్ దూదిపాల వేణుధ రెడ్డి, మత పెద్దలు షౌకత్ మౌలానా, ఎండి సిరాజ్ ఖాన్, సిపిఐ నాయకులు పల్లా నరసింహారెడ్డి, వర్య దేవేందర్ నాయక్, సిరందాసు కృష్ణయ్య ,నజీర్ అహ్మద్, యునూస్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : ముస్లిం సోదరుల జీవితాల్లో రంజాన్ పండుగ వెలుగులు నింపాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ఆకాంక్షించారు.గురువారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని మసీదు లో ఎమ్మెల్యే పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం మాట్లాడుతూ...రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, సేవాభావం, సోదర భావంతో మెలగాలని సూచించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖంగా జీవించేలా అల్లా ఆశీర్వదించాలని ప్రార్థించారు.అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి, ప్రసాద్,గడ్డంపల్లి వినయ్ రెడ్డి ,తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్,9 వార్డ్ కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణ,పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను,స్థానిక ఎస్.ఐ సంపత్ గౌడ్,తాజ్ భాయ్,ముజీబ్,జావిద్,జామిన్,హాబీబ్,అస్మగ్,యూసుఫ్,మక్సూద్,రోషన్,ఫెరోజ్ మరియు ముస్లిం మత పెద్దలు, ముస్లిం యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : స్థానిక మున్సిపల్ కేంద్రం లోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం అని ఈ మాసంలో ఆవిర్భవించిందని అన్నారు. ఈ రంజాన్ పండుగ సమస్త మానవాళికి శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ



సూర్యాపేట

,క్రమశిక్షణ, దాతృత్వం, ధర్మనిబద్ధత, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని ఆయన అన్నారు. ముస్లిం, హిందూ సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు , మున్సిపల్ వైస్ చైర్మన్ ధోటి వెంకన్న సుజాత, చుండూరు ఎస్సై సురేష్ క్రము, కరెంటు షరీఫ్ ,సాదక్, నిరంజన్ అలీ, జిన్నా, లతీఫ్, షజ్జు పాష, ముజ్జు, జావేద్, ఎజస్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కోడి గిరిబాబు , బూతరాజు వేణు, ఐతరాజు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: దేశంలో ముస్లింల జీవితాల్లో నెలకొన్న చీకట్లు తొలగి వెలుగులు వచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మతపెద్ద అలీమ్ అత్తర్ మౌలానా అన్నారు.రంజాన్ పండగ సందర్భంగా గురువారం స్థానిక జనగాం క్రాస్‌రోడ్డు వద్ద గల ఈద్గాలో జరిగిన ఈద్ నమాజ్ లో ఆయన ముస్లింలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రధానంగా దేశంలో హిందూ, ముస్లింల మధ్య కులమతాల చిచ్చుపెట్టి హింసాత్మక సంఘటనలకు కొన్ని శక్తులు పాల్పడుతున్నాయని విమర్శించారు. ఇందులో భాగంగానే ముస్లింలపై బాంబు దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి,టూరిజం పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, వేనారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ చైర్మన్ కరీముద్దీన్ ,ఫాజిల్,సీనియర్ జర్నలిస్ట్, హాఫీజ్ ఖలీల్ అహ్మద్, సయ్యద్ సలీం,జహీరోద్దీన్,అంజాద్ అలీ,షఫీ ఉల్లా, భాష,జహీర్, తాహెర్,ఇస్రాయల్,గౌస్, అజీజ్,సాజిద్, అయుబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి మండల కేంద్రంలోని మసీదుకు వచ్చి మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జహంగీర్, షకీల్, జహంగీర్, మహమూద్, అబ్బాసలీ, రజాక్, ఖలీల్, జానీ, మైబెల్లి, అబ్బాస్, భాష,, ఈసు, పాషా, అక్బర్, బిక్షం, సలీం, అలీ పాషా, రహీం భాష, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : రంజాన్ పండగను మండలంలో గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో ఈద్గాల వద్దకు కొత్త దుస్తులను ధరించి సామూహికంగా హజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా ఈద్గాల వద్దకు పార్టీలకు అతీతంగా తరలి వచ్చిన పలు రాజకీయ పార్టీల నాయకులను అలింగం చేసి శుభాక్షాంక్షలు తెలుపుకొన్నారు. ఈద్గా వద్ద ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సై రవిందర్ నాయక్ తన సిబ్బందితో పర్యవేక్షించారు.

తిరుమలగిరి : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీకి చెందిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు షేక్ రషీద్, రఫీ ల ఆహ్వాన మేరకు వారి ఇంటికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. వారికి వారి ముస్లిం సోదరులు ఘనంగా ఆహ్వానం పలుకుతూ శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మందుల సామెల్ వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు నరేష్, ధరావత్ జిమ్మిలాల్, రాపాక సోమేష్,బత్తుల శ్రీనివాస్, గిలకత్తుల రాము గౌడ్, ఎల్సోజు నవీన్,మరియు ముస్లిం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నల్గొండ కలెక్టరేట్

మద్దిరాల: మండల కేంద్రానికి చెందిన ముస్లిం సోదరులు ఏం డి షబ్బీర్ అలీ ఆహ్వానం మేరకు రంజాన్ వేడుకల్లో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు,వర్కింగ్ ప్రసిడెంట్ మార్త క్రిష్ణమూర్తి,గ్రామ శాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, పాచ్చిపాల వెంకన్న, ఎల్లు అశోక్ రెడ్డి, పల్లపు రమేష్, మల్లయ్య, సౌడం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల కేంద్రంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ మేరకు గురువారం స్థానిక ఈద్గా దగ్గరకు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఒకరినొకరు ఆలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు..ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు అన్వర్,ఉస్మాన్,మజీద్,యాకూబ్, అబ్దుల్, అమీర్, భాష, మీరా సాబ్, నజీర్, రఫీక్,ఆలీ సాబ్, జాన్, లాల్ పాల్గొన్నారు.



తుంగతుర్తి

పెన్‌పహాడ్ : ముస్లిముల అత్యంత ప్రియమైన పండుగ రంజాన్ వేడుకలను మండల వ్యాప్తంగా గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలోని ముస్లిం సోదరులు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ, బిఆర్ఎస్ మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, షేక్ షరీఫ్, నాగిన్, ఉస్మాన్, బాజీ, సహిద్, షేక్ షాంద్, అక్బర్, గౌస్, భాష, జాని తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని లింగగిరిరోడ్ లోని మసీదులో రంజాన్ పండుగ సందర్భంగా వేలాది మంది ముస్లింలు భక్తుశ్రద్దలతో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మసీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ మన్సూర్ అలీ బాజీ ఉల్లా ఈదుగా కమిటీ అధ్యక్షుడు ఎండి నజీర్ ఎండి అజీజ్ భాష షేక్ సైదా మజీద్ షఫీ ఎస్.కె జానీ భాష నవాబ్ జాని రఫీ బాబా రసూల్ కాసిం సిరాజ్ దస్తగిరి, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగని నాగన్న, తన్నీరు మల్లికార్జున్ ,తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జనజాతరను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నిడమనూరు

మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహనీయుల జయంతి పురస్కరించుకొని నిర్వహించే జన జాతర ను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను తెలిపారు. గురువారం మండల కేంద్రంలో జనజాతర పోస్టర్లను అవిష్కరించారు. ఈనెల 13న రక్తదాన శిబిరం, నిర్వహించడం జరుగుతుందని 14న బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా 77 ఏళ్ల స్వాతంత్ర భారతం దళితుల స్థితిగతులపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలుగా దేశంలో దళిత బహుజన వర్గాలపై దాడులు పెరిగాయని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద రాజ్యాంగాన్ని అమలు పరచాలని దేశంలో కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పోల రవి బుజ్జ చిన్న, కందుకూరి కోటేష్, కోమండ్ల గురువయ్య, బొజ్జ పుల్లయ్య మంద తిరుపతయ్య జన్నపాల రమేష్ ఇంజమూరి శివ కోదండ చరణ్ రాజు తోటపల్లి బాల నారాయణ బొజ్జ నాగయ్య నాగిళ్ల కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.85,000 నగదు పట్టివేత

నవతెలంగాణ-చండూరు

ఎలాంటి ఆధారాలు, సంబంధించిన పత్రాలు లేకపోవడంతో ఓ వ్యక్తి నుండి 85,000 నగదును పట్టుకున్న సంఘటన మున్సిపల్ పరిధిలోని అంగడిపేట లో చోటుచేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అంగడిపేట గ్రామ శివారులో పెట్రోల్ బంక్ వద్ద వాహనాలు తనికి చేస్తుండగా బంగారిగడ్డ గ్రామం వైపు నుండి ఒక కారు నెంబర్ ఏపీ 10 ఏం 8983 రాగా దానిని అపి తనికి చేయగా ఆ కారు డ్రైవరు శంకర్ , ఆటో మెకానిక్ గా గుర్తించి అతని నుండి 85,000/- రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తునందున అట్టి డబ్బులను పోలీసు వారు సీజ్ చేసి నగదును తదుపరి విచారణ గురుంచి జిల్లా ట్రెజరీ ఆఫీసు నందు భద్ర పరిచినట్లు ఎస్ఐ తెలిపారు ఆయన వెంట పులి సిబ్బంది ఉన్నారు.


రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవ తెలంగాణ -నార్కట్ పల్లి

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన నార్కట్‌పల్లి జాతీయ రహదారి 65 పై గురువారం జరిగింది. స్థానిక ఎస్సై నర్ర అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... రాజస్థాన్ కు చెందిన మహమ్మద్ సాజిద్(34) బొలెరో వాహనంలో చెన్నై నుండి హైదరాబాద్ వెళ్తూ మార్గమధ్యలో నార్కట్ పల్లి గ్రామ శివారులోని ఎన్ హెచ్ 65 రోడ్డు పక్కన గల దుర్గ హోటల్ ముందు బొలెరో వెహికల్ ఆపి వాష్ రూమ్ కోసం రోడ్డు దాటుతున్నాడు. హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళుతున్న టీఎస్ 08 జి ఏ 1057 నంబరు గల కారు సాజిద్ ను ఢీ కొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. అతనితోపాటు పనిచేయుచున్న తన గ్రామానికి చెందిన హేమ్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోర్టుతీర్పు అధికార పార్టీ నాయకులకు చెంపపెట్టు

- సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

తాను అవినీతికి పాల్పడ్డానని అధికార దాహంతో అధికారపార్టీ నాయకులు తనను సింగిల్‌విండో చైర్మెన్ పదవి నుండి డిస్‌క్వాలిఫై చేయించినా సహకార ట్రిబ్యునల్ కోర్టులో తాను అవినీతి చేయలేదని, కేవలం నిరాధార ఆరోపణలతో ఫిర్యాదు చేశారని అభియోగిస్తూ కోఆపరేటీవ్ ట్రిబ్యునల్ కోర్టు ఇచ్చిన తీర్పు అధికారపార్టీ నాయకులకు చెంపపెట్టులాంటిదని చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. నెల రోజుల క్రితం తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారపార్టీ వైస్‌చైర్మన్ చెన్నగోని అంజయ్య కో ఆపరేటీవ్ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎటువంటి విచారణ నిర్వహించకుండా తనను సస్పెండ్ చేశారని చెప్పారు. తాను ట్రిబ్యునల్ కోర్టుకు వెళ్లగా తనపై నిరాధార ఆరోపణలు చేశారని, తనపై చేసిన అభియోగాలను కొట్టివేస్తూ తిరిగి తాను సింగిల్‌విండో చైర్మెన్ ఎన్నికయ్యానని చెప్పారు. కేవలం ఒకే ఒక్క కాంగ్రెస్‌పార్టీ డైరెక్టర్ ఇచ్చిన ఫిర్యాదుతో తనను సస్పెండ్ చేశారని దామోదర్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, అల్మాసిపేట కృష్ణ, గుండెబోయిన వెంకటేశం, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, పర్వతాలుయాదవ్, సుర్కంటి రాంరెడ్డి, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, దుబ్బాక శిధర్‌రెడ్డి, గుండెబోయిన రూపమ్మమల్లేశం, దొడ్డి శ్రీశైలం, పబ్బతి వెంకటయ్య, దౌడి బాలరాజు, సూర, మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, యాట యోగానందం, సమిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

రైతాంగానికి మద్దతు ధర చట్టం కోసం పోరాటాలకు సిద్ధం కండి

నవతెలంగాణ-హాలియా

రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ పార్లమెంటులో రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయడంలో విఫలమైన బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్ రెడ్డి నాగిరెడ్డి, సహకార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆల్ ఇండియా కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న ఆల్ ఇండియా కిసాన్ సభ ఏర్పడిందని అన్నారు. జాతీయ ఉద్యమంలో భాగంగా ఆవిర్భవించిన ఏఐకేఎస్ ఒకవైపు బ్రిటిష్ సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే మరోవైపు జమీందారులు జాగీర్దార్లకు వ్యతిరేకంగా సంస్థానాలలో పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు కారంపూడి ధన్నమ్మ, పొదిల్ల వెంకన్న, రాంరెడ్డి, కున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గంజాయి, రైస్, ఇసుక అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి

- ఎస్పీచందనా దీప్తి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పీడీఎస్, రైస్, ఇసుక అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నట్టు చందనా దీప్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేకమైన పటిష్ఠ నిఘా పెడుతూ అక్రమ రవాణా గాంజా,ఇసుక, జూదం, పిడియస్ రైస్ లాంటి అక్రమ రవాణా కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి పై కేసులు నమోదు చేస్తూ ఎప్పటికప్పుడు నిఘా పెడుతూ తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి నేరాలకు తరుచూ పాల్పడితే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు.

మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేట

వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చుటకు సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ అన్నారు. పవిత్ర రంజాన్ తో పాటు సుమన్ యువసేన జిల్లా అధ్యక్షులు గుండా వెంకన్న ,సునీతల పెళ్లిరోజు సందర్భంగా గురువారం స్థానిక శంకర్ విలాస్ చౌరస్తా వద్ద నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, సుమన్ యువసేన సభ్యులు గోపారపు రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా సుమన్ యువసేన ఆధ్వర్యంలో బాటసారులకు మంచినీటితో పాటు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్ యువసేన సభ్యులు బోల్లం సురేష్, గుడిపాటి రమేష్, యాదా కిరణ్, బోవనగిరి విజయకుమార్, పాలవరపు నరసింహారావు, దారం రమేష్, శ్రీరంగం కళ్యాణ్, కందిమల్ల రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.